

"ఎంజాయ్
చెయ్యడానికే
నేనున్నాను"

"ఎంజాయ్ చెయ్యడానికే నేనున్నది" అన్నదొక అమ్మాయి.

అయితే ఆనందకరమైన సమయాలన్నీ అయిపోయాక మరణం సంభవించి నిత్యత్వంలోకి ప్రవేశించి నీ జీవితం గురించి దేవుని తీర్పుకై నిలబడితే, అప్పుడెలా?" అని అడిగింది ఆమె ఫ్రెండు.

"జీవితాంతం ఇలానే కడపనుకదా" ఆమె జవాబిచ్చింది. "కాస్త వయసు వచ్చాక దేవునితో అంతా సరిచేసుకుంటాను. ఇప్పుడు మాత్రం లైఫ్ ఎంజాయ్ చెయ్యాలి."

"అలాటి ఆలోచనలు సైతాను చేసే మోసం. నీ మరుసటి పుట్టినరోజు జరుపుకుంటావో లేదో. నిత్యత్వానికి సిద్ధపడేందుకు మరొక అవకాశం వస్తుందో రాదో," స్నేహితురాలు హెచ్చరించింది.

అందుకా అమ్మాయి నవ్వి ఊరుకుంది. తన విలాసాలు కొనసాగించింది. కొన్ని వారాల తరువాత . . .

అంతా ఎంత హటాత్తుగా జరిగిపోయిందంటే కరుణకై దేవునికి మొరపెట్టడానికి గానీ, క్రీస్తును రక్షకునిగా స్వీకరించడానికి గానీ సమయం లేదు. శాశ్వత శిక్షతో కూడిన నిత్యత్వంలోకి దూసుకుపోయిన క్షణంలో ఆమె నోటినుండి ఒక ఆక్రందన మాత్రమే వెలువడింది. బ్రతికి ఉన్న కాలంలో తన జీవితంలో క్రీస్తును నిర్లక్ష్యం చేయవద్దని మిత్రురాలు హెచ్చరించింది. కానీ ఆమె వినలేదు.



ఒక్క క్షణం ఆగి ఆ యువత ఎంచుకున్న దానిని ఆలోచించండి. ఆమె రక్షకునిగా క్రీస్తుకు బదులుగా "అల్పకాలపు పాపభోగాలను" (హెబ్రీ 11:25) ఎంచుకుంది. నీవూ అదే చేస్తున్నావా? "లైఫ్ ఎంజాయ్ చేయడానికే నేనున్నాను" అంటున్న ఆమె మాటలే నీవూ అంటున్నావా? బైబిలు వర్ణిస్తున్న "దేవునికంటె సుఖానుభవమును ఎక్కువగా ప్రేమించే" (2 తమోతి 3:14) వ్యక్తిగా నీవూ ఉన్నావా? అలాగైతే ఈ అమ్మాయి విషాదాంతాన్ని ఒక హెచ్చరికగా తీసుకో.

గుర్తుంచుకో. ఈ జీవితం తరువాత నిత్యత్వం ఉంటుంది. ఎప్పుడైనా దాన్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. పాపభోగాలు గతించిపోతాయి. పాప శిక్ష శాశ్వతకాలం ఉంటుంది. పాపంలో కూడిన విలాసాలకు అంత విలువ ఇవ్వాలా? అవి నీటి బుడగలు. చూడ్డానికి అందంగా ఉంటాయి. వాటి వెంటబడడం హాయిగా ఉంటుంది. కానీ అదంతా శూన్యమే. నిలకడైన ఆనందం, సంతృప్తి ఈ లోకంలో లేదు.

యేసు అన్నాడు, "ఈ నీళ్లు త్రాగు ప్రతివాడును మరల దప్పిగొనును; నేనిచ్చు నీళ్లు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై దానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండును" (యోహాను 4:13-14). దేవుని

సన్నిధిలో ప్రవేశించినవారికి "పూర్ణ సంతోషము, నిత్య సుఖములు" (కీర్తన 16:11) కలుగుతాయని బైబిలు చెబుతున్నది. అదే ఎంజాయ్ చెయ్యడమంటే!

ఇప్పుడే కోరుకో – మంచిదాన్ని కోరుకో. క్రీస్తు చెంతకి వెళితే వినోదాలన్నీ మానెయ్యాలని సాతాను చెబుతాడు. నమ్మవద్దు. వాడు అబద్ధికుడు (యోహాను 8:44). నిజమైన సంతోషం ఉన్నవారు క్రైస్తవులు మాత్రమే. క్రీస్తు రక్తంలో వారి పాపాలు ప్రక్షాళనమైనాయి గనక దేవునితో వారికి సఖ్యత ఉంది. ఆయన సన్నిధిలో వారి శాశ్వత సుఖం ఉంది.

ఎంజాయ్‌మెంటు కోసం – నిజమైన, శాశ్వతమైన శాంతి సౌఖ్యాల కోసం చూస్తున్నావా? ఇప్పుడే యేసు వైపు తిరుగు. ఆయన సిలువపై నీకై చనిపోయాడు. పశ్చాత్తాపంతో నీ పాపాలు ఒప్పుకో. నిన్ను క్షమిస్తాడు. ఆయన్ను రక్షకునిగా స్వీకరించు – నిన్ను రక్షిస్తాడు.

**క్రైస్తవ సత్య గ్రంథశాల**
**ప్యాడిసన్‌పేట, తెనాలి–522 201**
Christian Truth Book Room, Paddisonpet, Tenali-522 201
Te-103 I'm Here For A Good Time